ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం | 31 | మే | 2025 | పేజీలు: 5

## ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి రైతు వ్యతిరేకి



చెక్‌డ్యామ్‌ల కూల్చివేతపై కోర్టును ఆశ్రయిస్తాం మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

4

## సింగరేణిలో జూన్ 1 నుండి

# వనమహోత్సవం

**సింగరేణి వ్యాప్తంగా 675 హెక్టార్లలో నాటనున్న 40 లక్షల మొక్కలు**

**48 నూతన చెరువుల నిర్మాణం.. 25కి పైగా చెరువుల్లో పూడిక తీత**

**మరో వారంలో మిగిలిన చెరువులు పూర్తిచేయాలి**

**సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు**




2



# మొదటి విడత పూర్తి

**రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభం : జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో మే 30, (ప్రజా జ్యోతి)** మొదటి విడతలో అర్హులైన వా రందరికీ ఇందిరమ్మ ఇళ్ల మం జూరి ప్రక్రియ పూర్తయిందని, ఇక రెండవది త్వరలో ప్రారం భించనున్నట్లు జిల్లా కలెక్టర్ రా జర్షి షా తెలిపారు. రెండవ విడ త ఇందిరమ్మ ఇళ్లకు శుక్ర వా రం భూమి పూజ చేసి ప్రారం భోత్సవం చేశారు. ఈ కార్య క్రమంలో భాగంగా మొదటగా ఇంద్రవెల్లి మండలం గిన్నేర గ్రా మంలో ఇందిరమ్మ ఇళ్లమంజూ రు పత్రాలను శుక్రవారం ల బ్ధి దారులకు జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా, ఖానాపూర్ శాసన సభ్యు డు వెడ్మ బొజ్జు పటేల్ అందజే శారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు మా ట్లాడుతూ మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్టు గా ఒక్కొక్క మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందనీ, శుక్రవారం నుండి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల ను ప్రారంభించడం జరిగిం ద న్నారు. జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు మొదటి, రెం డవ విడత మొత్తం 7010 కాగా ఇందులో జిల్లాకు మం జూరు అయిన 7010 ఇళ్లకు గాను 7010 మంజూరు అర్హ ర్లు లబ్దిదారులకు అందజే శా రు. అదిలాబాద్ నియోజక వ ర్గంలో ఫేజ్-1,2 లో కలిపి 176 0 ఇళ్లు, బోథ్ నియోజకవర్గం లో ఫేజ్-1,2 లో కలిపి 3259 ఇళ్లు, ఖానాపూర్ నియోజక వర్గం లో 1366 ఆసిఫాబాద్ ఫేజ్-1,2 లో కలిపి 425 ఇళు ్ల. మంజూరు అయినట్లు తెలిపా రు.ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఇంద్రవెల్లి మండలం గిన్నర గ్రామం లో ఫేజ్- 2 కింద 11 ఇళ్లు మం జూరు కాగా 9 మంది లబ్ధిదా రులకు మంజూరు పత్రాలు ఇ వ్వగా ముగ్గురు లబ్దిదారులు ఇళ్ల నిర్మాణానికి మార్కావుట్ ఇచ్చి కలెక్టర్, ఎమ్మెల్యే ల చే తులమీదుగా భూమి పూజ చేశారు. ఫేజ్- 2 లో 4678, మొదటి విడతలో మొత్తం 21 32 లో మార్కవుట్ 1359, బె స్మిట్ లెవెల్ 487, రూఫ్ లెవెల్ 37 . ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రవీ ణ్, ఎంపీడీవో, పంచాయితి సెక్రెటరి, ఏఎంసీ ఛైర్మెన్, డిఆర్ డిఓ రవిందర్ పాల్గొన్నారు.

# చదువుల ఒడి.. సర్కారు బడి

**నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలోనే**

**ప్రతి సబ్జెక్టులో నిష్ణాతులైన ఉపాధ్యాయులు అందుబాటులో**

**కార్పొరేట్ కు దీటుగా ఆట పాటలతో విద్య**

**అన్ని రకాల మౌలిక వసతులు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ**

**ప్రభుత్వ పాఠశాల జీవితానికి తొలిమెట్టు ఒట్టు**

**ఉన్నత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు చోప్డే రావుల శంకర్**



**బోథ్, మే 30 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో శుక్రవారం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్,రాజు చోప్డే,లు గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చదువు యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజెప్పారు. అలాగే ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలని కోరారు. ముఖ్యంగా చదువుల ఒడి సర్కారు బడి అని ప్రతి సబ్జెక్టులో అన్ని అర్హతలు ఉన్న నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా గ్రామంలోని యువత యువజన సంఘాలతో సమావేశమై విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ప్రాథమిక మెట్టు ప్రభుత్వ పాఠశాల అని చదువే అన్నింటికీ పరిష్కారం చూపుతోందని సర్కారు బడిలో ప్రతి ఒక్కరిని పంపించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకుమార్, మాడ ప్రశాంత్ కుమార్, దయాకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల యునీఫామ్ దుస్తులు నాణ్యంగా తయారు చేయాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే30 ,( ప్రజాజ్యోతి )** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే యూనిఫామ్ లు (ఏకరూప దుస్తులు) నాణ్యంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఈద్గాం, మంజులాపూర్‌లో ఏర్పాటు చేసిన యూనిఫాం తయారీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుస్తుల కుట్టు నాణ్యతను, తయారీ విధానాన్ని సమీక్షించిన కలెక్టర్ విద్యార్థులకు ఇవ్వబోయే దుస్తులు కచ్చితంగా కొలతలకు తగినట్లుగా ఉండాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు విద్యార్థులకు యూనిఫామ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దుస్తుల తయారీదారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్ నాణ్యత విషయంలో ఏమాత్రం తేడా ఉండకూడదన్నారు. ఈ పరిశీలనలో డీఆర్‌డిఓ విజయలక్ష్మి, మెప్మా పీడీ సుభాష్, విద్యాశాఖ అధికారులు లింబాద్రి, ప్రవీణ్, తహసీల్దార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూముల ఆక్రమణపై జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే30 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లాలోని ముధోల్ మండలం బోరెగాం గ్రామంలోని సర్వే నంబరు 249లో ఇటీవల కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు యత్నించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సమాచారాన్ని అందుకున్న రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, సంబంధిత భూమి హద్దులను గుర్తించారు. అనంతరం ఆ అక్రమ ఆక్రమణలను తొలగిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ ఘటన నేపథ్యంలో రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని జిల్లా యంత్రాంగం నియమించింది. ప్రస్తుతం ఆ కమిటీ విచారణ కొనసాగిస్తున్నది. భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా నివారించేలా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతోంది. అయితే ఈ వ్యవహారంలో కొంతమంది వ్యక్తులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసత్య ప్రచారాలు, పుకార్లు వ్యాప్తి చేయడానికి యత్నిస్తున్నట్లు గుర్తించబడింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, "ప్రజలు ఎవరూ అసత్య ప్రచారాలు, పుకార్లను నమ్మవద్దు. బోరెగాం గ్రామ ప్రజలందరికీ జిల్లా యంత్రాంగం పూర్తి అండగా నిలుస్తోంది. ఎక్కడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాము" అని స్పష్టం చేశారు.

# ఓరియంట్ కంపెనీ యూనియన్ ఎన్నికల అభ్యర్థిగా విక్రం

**బెల్లంపల్లి, మే 30(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ , చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ గ మీడియా సమావేశం.జూన్ నెలలో జరిగే దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలలో ముగ్గురు ఎమ్మెల్యేలు బలపరుస్తున్న కాసిపేట మండలానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ విక్రమ్ రావు.ఆదివాసి కార్మిక సంఘం తరఫున బరిలో ముగ్గురు ఎమ్మెల్యేల ఉమ్మడి అభ్యర్థి విక్రమ్ రావు అని తెలిపిన ఎమ్మెల్యేలు గడ్డం వినోద్ , గడ్డం వివేక్ వెంకటస్వామి , వెడ్మా బొజ్జు పటేల్ బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ కాసిపేట మండలం దేవపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో జరగనున్న లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలలో పుస్కూరి విక్రమ్ రావు ను బలపరుస్తున్నాం,ఎన్నికలలో విక్రమ్ రావు ఇన్ని బారి మెజార్టీ తో గెలిపించాలి కార్మిక సోదరులను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం,ఓరియంట్ కంపెనీ కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం నుడి నిధులు తీసుకొస్తాంచెన్నూరు ఎమ్మెల్యే శ్రీ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఎన్నికలలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ బలపరుస్తున్న విక్రమ్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలి,విక్రం రావు ఆదివాసి యూనియన్ నుండి నిలబడుతున్నాడు,ఆ రోజుల్లో లక్ష



మంది ఉద్యోగాలు కాపాడింది మా నాన్నగారైన స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి (కాకా) వెంకటస్వామి,బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ చెన్నూర్ ఎమ్మెల్యేగా మేము గెలిచిన తర్వాత హింస లేకుండా పాలన చేస్తున్నాము ,కార్మికుల కోసం కొట్లాడిన ఫ్యామిలీ మాది నేను చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత భూ దందా ఇసుక దందా సెటిల్మెంట్ మాఫియాను దూరం పెట్టానుఖానాపూర్ ఎమ్మెల్యే వెల్మ బొజ్జు మాట్లాడుతూ దేవాపూర్ సిమెంట్ కంపెనీ ఎలక్షన్ కోసం బెల్లంపల్లి, చెన్నూరు ఎమ్మెల్యే ల మాట్లాడాను దేవాపూర్ సిమెంట్ కంపెనీ ఆవరణంలో ఆదివాసులు ఎక్కువ ఉంటారు,మా వాళ్ళను గౌరవించి న్యాయం చేయండి,ఆదివాసి యూనియన్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న విక్రమ్ కు సపోర్ట్ చేయాలని ఆదివాసి నాయకులకు పిలుపునిచ్చారు,ఆదివాసి నాయకులు అందరూ ఐక్యతతో ఉండాలి, ఈ కార్యక్రమంలో కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో జూన్ 1 నుండి వనమహోత్సవం

**రామకృష్ణాపూర్, మే 30, (ప్రజాజ్యోతి):** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జూన్ 1నుంచి సింగరేణి వ్యాప్తంగా పెద్ద ఎత్తున వన మహోత్సవ కార్యక్రమాలను చేపట్టాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. ఈ ఏడాది 675 హెక్టార్లలో 40 లక్షల మొక్కలను నాటి సంరక్షించాలని స్పష్టం చేశారు. సింగరేణి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి బిందువు – జల సింధువు కార్యక్రమం ప్రగతి, వన మహోత్సవం కోసం ఏర్పాట్లపై ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలు, అటవీ, పర్యావరణ శాఖలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఏరియాల వారీగా వన మహోత్సవ లక్ష్యాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని ప్రతి ఏరియాలో ఉత్సాహంగా నిర్వహించాలని, కార్మికులు, స్థానికులు పాల్గొనేలా చూడాలని సూచించారు. సింగరేణి వ్యాప్తంగా భూగర్భ జలాల పెంపుదలకు సంస్థ చేపట్టిన నీటి బిందువు–జలసింధువు కార్యక్రమం పై కూడా ఆయన సమీక్షించారు. సింగరేణి ప్రాంతంలో మొత్తం 62 మినీ చెరువులను తవ్వాలని నిర్ణయించగా వీటిలో ఇప్పటికే 48 చెరువుల నిర్మాణం పూర్తవడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. మిగిలిన మినీ చెరువుల నిర్మాణం వారంలో పూర్తి చేయాలని కోరారు. ఆయా ఏరియాల్లో ఉన్న చెరువుల్లో 43 చెరువుల్లో పూడికతీత పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించగా.. 25 చెరువుల్లో పనులు పూర్తయినట్లు ఏరియా అధికారులు వివరించారు. వీటిని స్థానిక ప్రభుత్వ యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వీటిని పూర్తి చేయడం ద్వారా సింగరేణి ఆధ్వర్యంలో 105 నూతన చెరువుల నిర్మాణం, పూడికతీత చేసినట్లు అవుతుందని, ఇది అతి పెద్ద సామాజిక ప్రయోజన కార్యక్రమంగా నిలిచిపోతుందన్నారు. వర్షాకాలంలో కొత్తగా





ఏర్పాటు చేసిన చెరువుల్లో నీరు చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలని, నీటి నిలువ గరిష్టంగా ఉండేలా చూడాలని సూచించారు. పనుల్లో నాణ్యత ఉండాలని, చెరువు కట్టలు పటిష్టంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో 105 చెరువులను స్వయంగా పరిశీలిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ పిపి పా కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, సింగరేణి అటవీశాఖ సలహాదారులు మోహన్ పరిగేన్, జీఎం సీపీపీ ఎ.మనోహర్, జీఎం (ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్రీ) సైదులు వివిధ విభాగాల అధికారులు, ఏరియాల నుంచి జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభకు పురస్కారం

**ఖచ్చితమైన సమయపాలన పాటిస్తూ**
**తన విధి నిర్వహణలో ఖచ్చితత్వం**
**అంకితభావంతో సమయపాలన పాటిస్తూ**
**హైవే పెట్రోలింగ్ కు వన్నె తెచ్చిన భూస లక్ష్మణ్**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం**
**-అభినందనలు తెలిపిన బోథ్ యువత**

**బోథ్, మే 30 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రానికి చెందిన పోలీస్ డిపార్ట్మెంట్ కు చెందిన బూస లక్ష్మణ్ శుక్రవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు.బూస లక్ష్మణ్ వివరాల ప్రకారం పోలీసు శాఖలో విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా పోలీసుశాఖ ఉన్నదికారుల ఆదేశాలను పాటిస్తూ సమయస్ఫూర్తితో కర్తవ్య బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్న క్రమంలో జిల్లా ఎస్పీ పురస్కారంతోపాటుగా అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బూస లక్ష్మణ్ మాట్లాడుతూ




జిల్లా ఉన్నతాధికారి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోవడం గర్వంగా ఉందని తెలిపారు. అలాగే మరింతగా అంకిత భావంతో ఎల్లవేళలా పనిచేస్తానని తెలిపారు. ఇటువంటి ప్రోత్సాహాలతో మరింతగా మునుముందు చేస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు. ముఖ్యంగా జిల్లా ఎస్పీ వెన్ను తట్టి అభినందించడం మర్చిపోలేనని పేర్కొన్నారు. అంతేకాకుండా పురస్కారం పొందడం పట్ల ఈ ప్రాంత యువత అభినందనలు తెలిపారు.



## తహశీల్దార్‌ను కలిసిన జర్నలిస్ట్

**బెల్లంపల్లి,మే 30(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎల్ కృష్ణ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బుకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు రంగ సాగర్ పాల్గొన్నారు.



## బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సెక్రటరీని పరామర్శించిన ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, మే 30(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి మండల్ దుబ్బ పల్లెకి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీ జాడి మహేష్ వారి అల్లుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు.విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి జాడి మహేష్ ని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారుకూరి రామచందర్ , టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి , కాసిపేట్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ , దూడం మహేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోషకుల సమావేశం నామమాత్రం

### మొక్కుబడిగా కార్యక్రమం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే30 ,( ప్రజాజ్యోతి ).** ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి విద్యాశాఖ వినూత్నంగా ఈ యేడు విద్యాసంవత్సరానికి ప్రారంభానికి ముందుగానే విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది ప్రతి శుక్రవారం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పోషకులతో సమావేశమై రాబోయే విద్యా సంవత్సరంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను చర్చించాలని సూచించారు. ఇలా ప్రతి శుక్రవారం వినూత్న కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు .ఉన్నత పాఠశాలలు థమ పరిధిలో ఆరో తరగతి ప్రవేశం పొందే విద్యార్థులను గుర్తించాలి.విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తమ ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న ప్రయోజనాల ను వివరించాలి. కానీ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రూపొందించిన ఈ కార్యాచరణ క్షేత్రస్థాయిలో విఫలమవుతుందని విమర్శలు ఉన్నాయి. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మొక్కుబడిగానే ఈ పోషకుల సమావేశాన్ని నిర్వహిస్తున్నారన్న ఆరోపణ వినిపిస్తున్నాయి. ఉపాధ్యాయులు తమకు అనుకూలంగా వంతుల వారీగా శుక్రవారం పాఠశాలలకు హాజరై ఏదైనా మాత్రమే ఇద్దరు పిల్లలు కలిసి ఫోటోలు దిగి తిరిగి వస్తున్నారని, తెలుస్తోంది .విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రయోజనం లేనట్లుగా కనిపిస్తోంది. సమావేశ వివరాలను గూగుల్ షీట్లో కూడ కాకి లెక్కల లాగా చూపిస్తున్నారు. హడావిడిగా ఇద్దరు విద్యార్థులతో రెండు ఫోటోలు దిగి వాటిని జిల్లా యంత్రాంగానికి పంపి చేతులు దులుపుకుంటున్నారని సమాచారం . మారుమూల ప్రాంతాలలో వున్న పాఠశాలల ఈ కార్యక్రమం అమలులో నిర్లిప్తత కనిపిస్తుంది .జూన్ 6 నుండి ప్రారంభమయ్యే బడి బాట సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

### అతడే చట్ల ఉమేష్
### మేకల కాపరి మేకను కాపాడే ప్రయత్నంలో బావిలో చిక్కుకొని
### ప్రమాద విషయం తెలుసుకొని
### అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి
### వ్యక్తిని కాపాడుటలో తన వంతుగా శాయ శక్తుల కృషి
### వ్యక్తిని సురక్షితంగా బయటకి
### ఆయన సేవను కొనియాడిన జనాలు
### అన్నింట ముందు అందర్నీ ఆదుకునే ఆపద్బాంధవుడు
### చట్ల ఉమేష్ కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత వ్యక్తి
### శభాష్ చట్ల ఉమేష్ నీ సేవలు మరువలేనివి
### బోథ్ పట్టణవాసులు



**బోథ్, మే 30 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ వెనకాల గల పంట చేనులో 60 ఫీట్ల లోతులో పురాతన బావి ఉంది. ఈ క్రమంలోనే అదే మండల కేంద్రానికి చెందిన రాథోడ్ మారుతి అనే వ్యక్తి కటికే రాముకు చెందిన మేకలను తోలే పనిలో ఉన్నాడు. మేకల కాపరిగా అతని వద్ద పనిచేస్తున్నాడు. ఇదే క్రమంలో ఎప్పటి మాదిరిగానే ప్రతిరోజు మేకలను మేపడానికి స్టేషన్ వెనకాల ఉన్న పంట పొలాలలోకి తీసుకెళ్లాడు. అనుకోకుండా అందులోని ఒక మేక బావిలో పడిపోయి ఉండడాన్ని గమనించాడు. దీంతో తన వెంట ఉన్న సహచరుని సహాయంతో తాడుతో బావిలోకి దిగి మేఘన కాపాడి తాను అందులోనే బయటకు రాలేక ఉండిపోయాడు.



## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

**నార్నూర్ మే 30(ప్రజా జ్యోతి)** బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని సిఐ రహీం పాషా అన్నారు గురువారం శాంతియుత కమిటీ తో సమావేశం నిర్వహించారు ఈనెల 7న బక్రీద్ పండుగను ఎలాంటి అవంచన సంఘటన జరగకుండా చూసుకోవాలన్నారు ఎలాంటి అవసరం ఉన్న ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు సమావేశంలో ఎస్సై అఖిల్ శాంతియుత కమిటీ సభ్యులు జకురుల ఖాన్ దాదాలి మన్సూర్ ఖాన్ హసేన్ అల్లం మొహమ్మద్ ఖురేషి ఖాదర్ ఖాన్ షేక్ హుస్సేన్ తదితరులు ఉన్నారు



## వివాహానికి ఆర్థిక సహాయం అందించిన గజానంద్ నాయక్

**నార్నూర్ మే 30(ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన డ్రైవర్ షేక్ జబ్బార్ కుమార్తె వివాహానికి సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ 5000(ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు డైరెక్టర్ దుర్గే కాంతారావ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ,హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ సుల్తాన్ ఖాన్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఫెరోజ్ ఖాన్, సదర్ హాసన్ ఖాన్, షేక్ సత్తార్, అలఫ్ ఖాన్,డాక్టర్ ముక్తర్, మామమ్మద్ ఖురేషి, దళిత రత్న కొర్రల మహేందర్, గుంజ చిన్నయ, ముజ్జు తదితరులు న్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే30 ,( ప్రజాజ్యోతి).** జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు, మందుల విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న అరుణ్ ఏజెన్సీ ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని విత్తనాలు, పురుగుమందుల ప్యాకింగ్, లేబుళ్లు, అమ్మకాల రిజిస్టర్లు, నిల్వల వివరాలు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నకిలీ విత్తనాల కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిషేధించిన మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని, నిబంధనల్ని అతిక్రమించిన వారి మీద చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అధికారులు రెగ్యులర్‌గా



దుకాణాలపై తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నకిలీ విత్తనాల సరఫరా, అమ్మకాలపై కఠినంగా చర్యలు తీసుకుని రైతుల ప్రయోజనాలను కాపాడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీలో వ్యవసాయ అధికారి రాజశేఖర్, తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

**జిఎస్టి ని మినహాయించాలి**

**జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన**

**బోథ్ మహిళా సంఘ సభ్యులు**

**ఆదిలాబాద్ బ్యూరో మే 30, (ప్రజా జ్యోతి)** అమ్మ ఆదర్శ పాఠశాలలో పేరు కుపోయిన బిల్లులను తక్ష ణ మే ప్రభుత్వ మంజూరు చేయా లని మహిళా సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఒక వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా అమ్మ ఆదర్శ పాఠశా లలో మహిళా సంఘాల సభ్యు లను అధ్యక్షులుగా ఎన్నుకొని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పాఠశాలలో కావలసిన మౌలిక పనుల కోసం, వారికి ఆ పాఠశాలకు సంబంధించిన పనులు అప్పగించిన విషయం విధితమే. కానీ గత సంవత్స రం జిల్లాలోని పలు మండలా లలో అమ్మ ఆదర్శ పాఠశాల లో అప్పు, సొప్పు చేసి చేపట్టి న పనులకు మహిళలకు నేటి వరకు బిల్లులు రాక కొన్నిసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పాఠశాలలో మరమత్తులు చేసి నా, పనులకు డబ్బులు మం జూరు చేయడంలో అధికారు లు సరైన సమాధానం ఇవ్వక పోవడంతో విసుగెత్తిపోయిన బోథ్ మండల వివిధ గ్రామాల అమ్మ ఆదర్శ పాఠశాల అధ్య క్షులు కలిసి శుక్రవారం ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ని కలిసి వినేపత్రాన్ని అందిం చారు. గత సంవత్సరం నుంచి తమకు బిల్లు మంజూరు చేయ డంలో అధికారులు చాలా జా ప్యం చేస్తున్నారని, ఇప్పటికే బిల్లులు మంజూరు కాక చాలా ఇబ్బందులు పడుతున్నామని. 18% జిఎస్టి బిల్ కట్ చేయ కుండా మినహాయింపు ఇవ్వా లని ఆ పాఠశాల పరిధిలో ఉ న్న గ్రామ సంఘాలకు త్రీ పర్సెం ట్ కమిషన్ రూపంలో గ్రామ సంఘానికి కేటాయించాలని వినతిపత్రంలో కోరారు. వినతి పత్రం అందించిన వారిలో ఆది లాబాద్ జిల్లా జన వికాస జిల్లా సమైక్య మాజీ అధ్యక్షురాలు ముధోల్కర్ వనజ జిల్లా కార్య దర్శి తోడిశెట్టి ప్రేమల, బోథ్ మండల మహిళా సమాఖ్య కార్యదర్శి శోభ, ఇతర గ్రామాల నుంచి అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు తదితరులు ఉన్నా రు. జిల్లా కలెక్టర్ తో పాటు జి ల్లా పరిషత్ సీఈవో జితేందర్ రెడ్డి, పిడి డిఆర్డిఓ రాథోడ్ ర వీందర్ కు కూడా వినేత పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జెడ్పి సీఈవో జితేందర్ రెడ్డి, పి డి ఆర్ డి ఓ తప్పకుండా మీరు ఇచ్చిన అవినీతి పత్రాన్ని పరిశీ లించి మండలస్థాయి అధికారు లతో మాట్లాడి మీ సమస్య ప రిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భం గా పలు మండలాల ఆదర్శ పాఠశాల అధ్యక్షులు కి కృత జ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి రైతు వ్యతిరేకి

**చెక్‌డ్యామ్‌ల కూల్చివేతపై కోర్టును ఆశ్రయిస్తాం**

**మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే30 ,( ప్రజాజ్యోతి).** నిర్మల్ నియోజకవర్గంలో చెక్‌డ్యామ్‌ల కూల్చివేతపై మాజీ మంత్రి, అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ చర్యలను రైతు వ్యతిరేక చర్యలుగా అభివర్ణిస్తూ, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తన స్వప్రయోజనాల కోసం ధాన్యం కొనుగోలు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. చెక్‌డ్యామ్‌ల కూల్చివేత వల్ల వరదలు వస్తాయని, ఇది రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు చట్టవిరుద్ధమని, న్యాయపరంగా పోరాటం చేస్తామని తెలిపారు.

# క్షుద్ర మాంత్రికుడు అరెస్ట్

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి**

**క్షుద్ర పూజల పేరుతో మహిళ పట్ల అసభ్యకర ప్రవర్తన, బాధి తుల ఫిర్యాదు, అరెస్ట్**

**ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**ప్రజలు అభివృద్ధి చెందిన ఆధు నిక సమాజంలో మంత్ర తంత్రా లను నమ్మవద్దు**




**ఆదిలాబాద్ బ్యూరో మే 30, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో క్షుద్ర పూజల పేరుతో మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్య క్తిని అరెస్టు చేసినట్లు ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. అనారోగ్య కారణా ల వల్ల క్షుద్ర పూజలతో సమ స్య తీరుతుందని బాధితులకు నమ్మబలికిన నిందితుడు అ భినయ్ కుమార్ నిందితుడు మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ జిల్లాకు చెందిన సక్రాని గ్రామా నికి చెందిన వ్యక్తి. ఇతని తండ్రి పేరు మహారాజన్, ఆదిలాబా ద్ పట్టణానికి చెందిన బాధితు లకు క్షుద్ర పూజల వల్ల అనా రోగ్య సమస్యలు తీరుతుందని నమ్మబలికి గదిలో మహిళ ను ఒంటరిగా ఉంచి, కుటుంబ స భ్యులను బయటకు పంపించి నాడు, తదుపరి మహిళ కేకలు వినబడిన వెంటనే కుటుంబ స భ్యులు లోపలికి వెళ్లిన సంద ర్భంలో మహిళ పట్ల అసభ్యక రంగా ప్రవర్తించిన కారణంగా కుటుంబ సభ్యులు ఆదిలాబా ద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా నిందితు డు అభినయ్ కుమార్ పై ఆది లాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దీనికి సంబంధించిన వివరాలను శుక్ర వారం సాయంత్రం ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి వివరిం చారు. ప్రజలు ఆధునిక సమా జంలో మంత్ర తంత్రాలను న మ్మవద్దని ఎలాంటి సమస్యలు ఉన్న వైద్య సదుపాయాన్ని తీ సుకోవాల్సిందిగా మనవి చేశా రు. సైన్స్ అండ్ టెక్నాలజీ అభి వృద్ధి చెందిన ఈ కాలంలో మం త్రాలను బాబాలను నమ్మవద్ద ని తెలిపారు. వైద్యం అభివృద్ధి చెందిన భారతదేశంలో అన్ని స మస్యలకు సరైన మార్గం లభి స్తుందని వైద్యం ద్వారా వీలైనం తవరకు సమస్యల పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ము ఖ్యంగా బాబాల మంత్ర తంత్రా ల ద్వారా సమస్యలపరిష్కారం కాదని స్పష్టం చేశారు. ప్రజ లం దరూ వాటిని నమ్మవద్దని సూ చించారు.

## దుబార్‌పేట టు దుబాయ్‌కి బయలుదేరిన డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందం



**ఇచ్చోడ రూరల్ మే 30, (ప్రజా జ్యోతి)** దుబాయ్ దేశంలోని అబుదాబి లో తెలంగాణ ఫ్రెండ్స్ అసోసి యే షన్, తెలంగాణ రాష్ట్ర భా షా సంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 11 వ అవతరణ దినోత్సవ వే డుకలలో ప్రదర్శన చేయడానికి ఆదిలాబాద్ జిల్లా కళాకారులు దుబాయికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆదివాసి సక ల కళా సంక్షేమ సంఘం డైరెక్ట ర్ ప్రముఖ ఆదివాసి కళాకారు డు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ఫ్రెండ్స్ అసోసి యేషన్ సంయుక్తంగా నిర్వహి స్తున్న ఈ కార్యక్రమానికి దుబా య్ నుండి గుస్సాడి ప్రదర్శన చేయడానికి మా ఆదివాసి సక ల కళా సంక్షేమ సంఘానికి వచ్చిన పిలుపు మేరకు శుక్రవా రం హైదరాబాదు నుండి అబు దాబికి బయలుదేరడం జరిగిం దని అన్నారు.స్వాతంత్రం వ చ్చి 76 సంవత్సరాలు పూర్తి చే సుకున్నా ఏనాడు ఆదివాసి క ళాకారులకు ఇంత చక్కని అవ కాశం లభించలేదు కానీ ఇప్పు డు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం లో ఇంత చక్కని అవకాశం రా వడం మాకు చాలా పెద్ద అదృ ష్టమని యావత్తు ఆదివాసి సమాజం గర్వించదగ్గ విషయ మని అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీకి ఢిల్లీ నుంచి సప్త సము ద్రాలు దాటి దుబాయ్ దేశానికి ప్రదర్శన చేయడానికి ఈ అవ కాశం కల్పించిన తెలంగాణ భా షా సాంస్కృతిక శాఖ సంచాల కులు డాక్టర్ మామిడి హరికృ ష్ణ కి హృదయపూర్వక ధన్య వాదాలు తెలిపారు తమతో పాటు ప్రదర్శనక చేయడానికి పేరని నృత్యం, ఒగ్గు డోలు, పో తురాజు డప్పు కళవాయిద్యా లు పాల్గొంటున్నారని తెలిపా రు. ఆదివాసి సకల కళా సంక్షే మ సంఘం కార్యదర్శి కాత్లే ఆ నంద్ మాట్లాడుతూ తమ జీవి తంలో ఇలాంటి అవకాశం వ స్తుందని కలలో కూడా అనుకో లేదు కానీ నా కళని నమ్ముకొని ఉండడం వలన ఈరోజు అవ కాశం వచ్చిందని, తనకు చా లా ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్, యువ పురస్కారం అవా ర్డు గ్రహీతలు ఒగ్గు రవి, పేరిని రాజ్ కుమార్, అంది భాస్కర్, సకల కళా కార్యదర్శి కాత్లే ఆ నంద్ తదితరులు పాల్గొన్నా రు.



## ఎస్ఈటిఏ రాష్ట్ర కోశాధికారికి జిల్లా కమిటీ ఘన సన్మానం

**ఆదిలాబాద్ బ్యూరో మే 30, (ప్రజా జ్యోతి)** స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అ సోసియేషన్ రాష్ట్ర కమిటీ ఎ న్నికలలో ఆదిలాబాద్ జిల్లా నుండి గడుగు మహేందర్ ని రాష్ట్ర కోశాధికారిగా ఎన్నుకు న్నారు. దీంతో జిల్లా స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియే షన్ జిల్లా కేంద్రంలోని మామ్స్ కిచెన్ బాంక్వెట్ హాల్లో శుక్రవా రం ఘనంగా సన్మానించారు. జిల్లా స్పెషల్ ఎడ్యుకేషన్ టీచ ర్ల సమస్యలను రాష్ట్రస్థాయిలో పరిష్కరిస్తారని జిల్లా కమిటీ ఆశా భావం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో సెటా జిల్లా అధ్యక్షులు వెంకట్, జనరల్ సెక్రెటరీ.బి శ్రీనివాస్, కోశాధికా రి. పి .శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంజీవ్, గౌరవ అధ్యక్షులు చం దన్ బాబు, జిల్లా కమిటీ మెం బర్స్ నరేష్, గిరి ప్రసాద్, సుజి త్, సంధ్యారాణి, సౌజన్య, కిషోర్, లు పాల్గొన్నారు.



## ఈ విధానం వచ్చావో కమిటీలో ఏఐసీసీ సభ్యురాలిగా ఆత్రం సుగుణ

**సన్మానించి, అభినందించిన బోరంచు**

**ఆదిలాబాద్ బ్యూరో మే 30, (ప్రజా జ్యోతి)** సంవిధన్ బచావో ప్రోగాం కమి టీ లో ఏఐసీసీ మెంబర్ గా ఆ దిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క నియమితు లయ్యారు. ఈ సందర్భంగా వా రినివాసంలో శుక్రవారం శాలు వా కప్పి, పూల బొకేతో తెలం గాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి బోరంచు శ్రీ కాంత్ రెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె కు అభినం దనలు తెలిపారు. శ్రీకాంత్ రెడ్డి వెంట ఇచ్చోడ మండల అధ్య క్షులు కళ్లెం నారాయణ రెడ్డి, గుడిహత్నూర్ మండల అధ్య క్షులు మల్యాల కరుణాకర్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపా ధ్యక్షులు పరమేశ్వర్, అమన్ ఫౌండేషన్ చైర్మన్ అర్ఫాత్, రా హుల్, రెండ్ల రాజన్న, తదితరు లు పాల్గొన్నారు.



## పదవీ విరమణ చేసిన ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్ సేవలు మరువలేనివి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే30 ,( ప్రజాజ్యోతి ).** రోడ్లు భవనాల శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వి. అశోక్ కుమార్ సేవలు జిల్లాలో గుర్తుండిపోయేలా ఉన్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీవిరమణ ఒక సహజమైన ఘట్టమని, అయితే వారు అందించిన సేవలు మాత్రం ప్రజల మనసుల్లో నిలిచిపోతాయని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా అభివృద్ధిలో అశోక్ కుమార్ ముఖ్య భూమిక పోషించారని, జిల్లా కొత్త కలెక్టరేట్ భవనం నిర్మాణంలో కీలక పాత్ర పోషించినట్టు గుర్తుచేశారు. అలాగే జిల్లాలో నిర్వహించిన వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు వేదికలు సిద్ధం చేయడం, నిర్మల్ ఉత్సవాల విజయవంతానికి చేయూతనివ్వడం ప్రశంసనీయమన్నారు. భావి జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు కూడా తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ, అశోక్ కుమార్ గారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన సేవల్ని స్మరించుకుంటూ శేష జీవితం ఆరోగ్యంగా సాగాలని కోరారు. కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన పంచాయతీ రాజ్ శాఖ ఈఈ శంకరయ్యను కూడా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులు శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, సిపిఓ జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ ప్రారంభం అద్భుతం




### అమలులో నిర్లక్ష్యం
### తులం బంగారం పేరుతో మోసం
### కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**ఇచ్చోడ రూరల్ మే 30, (ప్రజా జ్యోతి)** గత బిఆర్ ఎస్ ప్రభుత్వం హా యంలో కెసిఆర్ కళ్యాణ లక్ష్మి కార్యక్రమం ప్రారంభించారని, ఈ కార్య క్రమం ఒక అద్భుతం అని, కానీ అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, తులం బంగా రం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఇచ్చొడ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన చె క్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాధవ్ హాజరయి మండలంలోని ఆయా గ్రామాల కు చెందిన 69 మంది లబ్ధిదా రులకు గత ప్రభుత్వం ప్రారం భించిన లాగే రూ. 1,00,016/- చొప్పున కళ్యాణ లక్ష్మీ చెక్కు లను అందజేశారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన వేదిక లో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ రావాలని కోరి తే ఈసారైనా తుళం బంగారం వచ్చిందేమో అని అనుకున్నాం కానీ ఈసారి కూడా నిరాశే మి గిలిందని అన్నారు. కళ్యాణ లక్ష్మీ పథకం బీఆర్ఎస్ ప్రభు త్వం ప్రారంభం అద్భుతం కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలులో నిర్లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నా రు.

# కేసుల నమోదులో ఎలాంటి జాప్యం వహించరాదు

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
### జిల్లాలో వర్షాల దృష్ట్యా సిబ్బం ది పోలీస్ స్టేషన్ లో అందుబా టులో ఉండాలి
### నకిలీ విత్తనాలు, నకిలీ ఎరు వుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి
### బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చే సిన చెక్ పోస్ట్ లను పకడ్బందీ గా నిర్వహించాలి
### అక్రమ రిజి స్ట్రేషన్లు, అమాయ కులను మోసం చేసే భూ బకా సు రులతో కఠినంగా వ్యవహ రించాలి
### జిల్లాలో గంజాయి,గుడుంబా, గం బ్లింగ్ లాంటి అసాంఘిక కా ర్యకలాపాలు జరగకుండా చూ డాలి
### విలేజ్ పోలీస్ ఆఫీసర్ ప్రతి గ్రా మీణ సందర్శిస్తూ పోలీసు సేవ ల పై అవగాహన కల్పించాలి
### నమోదైన ప్రతి ఒక్క కేసు ద ర్యాప్తు క్షుణ్ణంగా పరిశీలన
### ప్రతిభ కనపరిచిన 45 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాలు
### ఆదిలాబాద్ సబ్ డివిజన్ పో లీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశం



**ఆదిలాబాద్ బ్యూరో మే 30, (ప్రజా జ్యోతి)** జిల్లాలో గత నెలలో జరిగిన నేరాలపై, గతంలో జరిగిన కే సుల వివరాలు వాటి పురోగ తిని తెలుసుకునేందుకు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో గల సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ అధ్యక్షతన ఆదిలాబాద్ సబ్ డివిజనల్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో జిల్లా ఎ స్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేష న్ కు వచ్చే ఫిర్యాదుదారుల తో బాధ్యతాయుతంగా వ్యవ హరిస్తూ, కేసుల నమోదు లో ఎలాంటి జాప్యం వహించకుం డా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్క కేసు దర్యాప్తు వివ రాలను సంబంధిత పోలీసు అ ధికారులకు అడిగి క్షుణ్ణంగా ప రిశీలించారు. రానున్నది వర్షా కాలం ఆదిలాబాద్ జిల్లాలో భా రీ వర్షాలు పడే అవకాశం ఉ న్నందున ప్రతి ఒక్క సిబ్బంది అప్రమత్తమై పోలీస్ స్టేషన్ లో అప్రమత్తంగా ఉండాలని సూ చించారు. పోలీసు వాహనాల లో అత్యవసర సామాగ్రిని కలి గి ఉండాలని, వాగులు వంక లు బ్రిడ్జిలను దాటి ప్రవహిస్తు న్నప్పుడు జాగ్రత్తలు పాటించా లని సూచించారు. వాగులు బ్రిడ్జిలపై కల్వర్టులపై పొంగిన ప్పుడు పోలీసు సిబ్బంది ఏ ర్పాటుచేసి జాగ్రత్తలు పాటిం చాలన్నారు. అదేవిధంగా రైతు లు మోసపోకుండా నకిలీ విత్త నాలను చలామణిలో లేకుండా కఠినమైన చర్యలను తీసుకో వాలని తెలిపారు. రైతులు నా ణ్యమైన విత్తనాలను గుర్తింపు పొందిన దుకాణ యజమాను ల వద్ద పొందాలని ప్యాకెట్లపై సరైన లేబుల్, విత్తనం యొక్క తయారీ తేదీ, ఎక్స్పైరీ తేదీ పూర్తి వివరాలను కలిగి ఉండి దుకాణ యజమాని వద్ద బిల్లు గ్రహించాలని సూచించారు. రా నున్న బక్రీద్ పండుగ సందర్భం గా జిల్లా వ్యాప్తంగా అక్రమ ప శువుల రవాణా జరగకుండా చూడాలని, ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా త నిఖీ చేస్తూ ఉండాలని తెలిపా రు. సరైన పత్రాలు, అనుమతు లు లేకుండా పశువుల రవాణా జరగకుండా ఆపాలని తెలిపా రు. డయల్ 100, బ్లూ కోర్ట్ సి బ్బంది గ్రామ గ్రామాన సందర్శి స్తూ పోలీసు మీకోసం కార్యక్ర మాలను నిర్వహిస్తూ, విలేజ్ పోలీస్ ఆఫీసర్ యొక్క ఆవ శ్యకత పై వివరణ ఇవ్వాలి. ఎ లాంటి సమాచారమైనా డయ ల్ 100 లేదా విపిఓ కు సంప్ర దించాలని తెలిపారు. ప్రతి గ్రా మంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ యొక్క నంబరు, సంబంధిత ఎస్సై సీఐ నెంబర్లను గోడలపై చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. డా బాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, ప్రతి ధాబాలు సీసీటీవీ కెమె రాలు ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. రాను న్న లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అ వగాహన కల్పించాలన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్క రించే దిశగా కృషి చేయాలి అ న్నారు. ముఖ్యంగా మండలా ల పరిధిలో గంజాయి సాగు, వాడకం, వర్తకం లాంటివి జర గకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మం డలాల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు గ్యాంబ్లింగ్, గుడుంబా లాంటివి జరగకుం డా గస్తీ నిర్వహించాలని సూ చించారు. సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి రికార్డుల మైంటెనెన్స్, స్టే షన్ రైటర్స్, క్రైమ్ రైటర్స్ లలో మరింత నైపుణ్యం పెంపొందిం చే విధంగా ఏర్పాటు చేస్తామ న్నారు. అమాయక ప్రజలను మోసం చేసి రిజిస్ట్రేషన్లు చేసు కునే వారిపై, అధిక వడ్డీలు వ సూలు చేసి ప్రజల రక్తాన్ని పిం డే వడ్డీ వ్యాపారస్తులపై, డా క్యుమెంట్లను ఫోర్జరీ చేసి మో సం చేసి స్థలాలను కబ్జా చేసి వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని తెలిపారు. నేర సమీక్ష సమావేశంలో గత నెలలో జరి గిన మోసాలు నేరాలపై సిబ్బం దిని అడిగి తెలుసుకుని కేసుల నమోదు, దర్యాప్తు, పరిశోధ నపై సూచనలు చేశారు. జిల్లా లో పెండింగ్ లో ఉన్న కేసుల ద ర్యాప్తులను పూర్తి చేసి కోర్టు లో చార్జి సీటు దాఖలు చేయాలని సూచించారు. వర్టికల్స్ ల పని తీరు ఎప్పటికప్పుడు పరిశీలి స్తూ నవీకరిస్తూ ఉండాలని సూ చించారు. కోర్టు డ్యూటీ అధికా రి తో వారాంతంలో సమీక్ష స మావేశం నిర్వహించి కోర్టులో జరిగే ప్రతి అంశాన్ని తెలుసు కొని బాధితులకు న్యాయం చే సే విధంగా కృషి చేయాలన్నా రు. పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారింట్ లో ను త్వరగా పూర్తి చేయాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, అదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి పోతారం శ్రీనివాస్, స్వామి, సిఐలు బి సునీల్ కు మార్, సిహెచ్ కరుణాకర్ రా వు, కె ఫణిదర్, ఎ వెంకటేశ్వర రావు, పండే రావు, గుణవంత్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్ర శేఖర్, బి శ్రీపాల్, ఆదిలాబాద్ సబ్ డివిజన్ ఎస్ఐలు, ఐటి కోర్, డి సి ఆర్ బి, కమ్యూని కేషన్, పిసిఆర్, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.